PRANITH BUSINESS PARK



స్మితా 'సంబరం' 2లో



జాతి రత్నం 2లో

AMMA NEWS

17. 04. 2024

FLASH 5pm

# కల్యాణం.. కమనీయం





## కన్నులపండుగగా సీతారాముల కల్యాణం

### భద్రాద్రిలో మహోత్సవం... భక్తి పారవశ్యంతో మునిగిపోయిన జనం

లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్చారణల నడుమ కళ్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

**అయోధ్యలో...**

అయోధ్య రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట తరువాత బుధవారం తొలి శ్రీ రామ నవమి వేడుకలు ఆలయంలో కనుల పండువగా జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం అందరి దృష్టి శ్రీ రాముడి నుదిటిపై పడే సూర్యుడి కిరణాలపై ఉంది.

2లో..

## టచ్ చేసి చూడు..



నీ పార్టీని మూడు నెలల్లో బొందపెడతాం

రేవంత్‌కు ముఖం చూపించలేకే అసెంబ్లీకి రాని దొంగవు నీవు..

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

3లో..

## శ్రీరాముడి సాక్షిగా గెలుపు నాదే

అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటా

చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

ఎంపీ సెగ్మెంట్‌లో విస్తృతంగా ప్రచారం



# కమనీయం.. కళ్యాణం



## కన్నులపండుగగా సీతారాములు కల్యాణం





**అమ్మన్యూస్, హైదరాబాద్:** లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్చారణల నడుమ కళ్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిజ్ఞాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్బలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువనిపెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.


కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా అభిజిత్ లగ్నంలో జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. అభిజిత్ లగ్న కళ్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు. రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి గురువారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది. కల్యాణ క్రతువుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నర్సింహా, హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్ తదితరులు హాజరయ్యారు.

**రాముడి నుదుటన సూర్య కిరణాలు**

అయోధ్య రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట తరువాత బుధవారం తొలి శ్రీ రామ నవమి వేడుకలు ఆలయంలో కనుల పండువగా జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం అందరి దృష్టి శ్రీ రాముడి నుదిటిపై పడే సూర్యుడి కిరణాలపై ఉంది. శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా అయోధ్య రాముడి నుదుటన సూర్య కిరణాలు ప్రసరించాయి. గుడి మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని సూర్య తిలకం ప్రదర్శనకు ఏర్పాట్లు చేశారు ఈ దృశఅయాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలి రావడంతో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఒక్క రోజే దాదాపు 5 లక్షల మంది భక్తులు తరలి వచ్చారని తెలుస్తోంది.


**భారీ ఏర్పాట్లు**

స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ఎండ దృష్ట్యా వారి సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు, కూలర్లను ఏర్పాటు చేసిన అధికారులు, భక్తుల కోసం ముత్యాల తలంబ్రాలు, లడ్డు ప్రసాదాలు పంపిణీ కోసం ప్రత్యేక కౌంటర్లను ఉంచారు. అదేవిధంగా పోలీస్ శాఖ 2000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. కళ్యాణం తిలకించేందుకు ఏటా భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యానికి గురవకుండా ఉండేందుకు వీలుగా 31 వేల మంది భక్తులు కూర్చునేందుకు వీలుగా మండప ప్రాంగణంలో 24 సెక్టార్ లను ఏర్పాటు చేశారు. బందోబస్తు కోసం సుమారు 1800 మంది పోలీసులను నియమించారు.



# స్మితా 'సంబరం'

## యూపీఎస్సీ ర్యాంకర్ మాటలకు ఖుషీ | ఎక్స్ వేదికగా అభినందనలు




**అమ్మన్యూస్, హైదరాబాద్:** ఎక్స్ వేదికగా సహనకు అభినందనలు యూసీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన వారు దాదాపు 36 మంది ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులపై ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ క్రమంలోనే కొలనుపాక సహన 739 ర్యాంకు సాధించారు. ఆమె స్మితా సబర్వాల్‌ను ఆదర్శంగా తీసుకున్నానని చెప్పారు. కరీంనగర్‌లో కలెక్టర్‌గా పని చేస్తున్న సమయంలో తన వర్క్ బాగా నచ్చిందని, అందుకే స్మితా సబర్వాల్‌ను ఆధర్శంగా తీసుకున్నానని తెలిపారు. కలెక్టర్ కావాలని అప్పుడే డిసైడ్ అయ్యానని, మా పేరెంట్స్ సహకారంలో ప్రిపేర్ అయ్యాయని పేర్కొన్నారు. తనకు స్మితాను ఆధర్శంగా తీసుకున్నానని అనడంతో తెలుగు రాష్ట్రాల్లో ఆమె పేరు మారుమోగుతోంది. ఈ క్రమంలోనే సహన చెప్పిన మాటలకు స్మితా సబర్వాల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా సహనకు అభినందనలు తెలియజేశారు. చాలా గర్వంగా ఉందంటూ స్మితా సబర్వాల్ ట్వీట్ చేశారు. ఇక స్మితా సబర్వాల్ తెలంగాణవాసులకు పరిచయం అక్కర్లేని పేరు. 23 ఏళ్ల వయసులో రెండో అటెంప్ట్‌లోనే యూపీఎస్సీ క్లియర్ చేసి.. ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించారు. 23 ఏళ్లుగా పబ్లిక్ సర్వెంట్‌గా కీలకమైన బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తిస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. డైనమిక్ ఐఏఎస్ అధికారిగా పేరు గాంచిన ఆమె సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటారు. తనకు సంబంధించిన విషయాలను ఎక్స్ ద్వారా ప్రజలతో పంచుకుంటూ ఉంటారు.

## CINEMA

### జాతి రత్నం



తొలి సినిమాతోనే పాపులర్ అయిన హీరోయిన్లలో ఫరియా అబ్దుల్లా ఒకరు. జాతిరత్నాలు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి తొలి సినిమాతోనే యువ హృదయాలను గెలుచుకుంది ఈ అందాల భామ. సోషల్ మీడియాలోనూ హంగామా చేస్తోంది ఫరియా అబ్దుల్లా. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇవి చూసి చిట్టి సూపర్ హాట్ అంటూ రొమాంటిక్ బాణాలు వదులుతున్నారు నెటిజన్లు.

# అయోధ్యలో రఘునందన్ రావు

## బాల రాముని పాదాల చెంత నామినేషన్ పత్రాలు.. ప్రత్యేక పూజలు

**అమ్మన్యూస్, హైదరాబాద్:** శ్రీరామనవమి పండుగ సందర్భంగా ప్రజలకు మెదక్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరామనవమి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని మల్లికార్జున నగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అలాగే అశోక్ నగర్, జ్యోతి నగర్‌లో జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. మొదటిసారి ఎంపీగా పోటీ చేస్తున్న మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు.. లోక్‌సభ ఎన్నికల బరిలో గెలిచేందుకు అయోధ్య బాలరాముని ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడిని దర్శించుకున్న ఆయన స్వామివారి పాదాల చెంత తన నామినేషన్ పత్రాలను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియాలో రఘునందన్ రావు పంచుకున్నారు.



# నా ఫోన్‌ను ట్యాప్ చేశారు

## మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ కీలక వ్యాఖ్యలు



**(అమ్మన్యూస్,హైదరాబాద్):** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో నా ఫోన్ కూడా ట్యాపింగ్ అయ్యిందని సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడుస్తోంది. ఇందులో సినిమా సెలబ్రిటీల నుంచి, ప్రముఖ రాజకీయ నాయకుల వరకు అందరూ ఉన్నారు. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించిన కీలక విషయాలు బయటకు వస్తుండటంతో ఒక్కొక్కరుగా బాధితులు మీడియా ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై స్పందించారు. తెలంగాణలో తాను గవర్నర్ గా పనిచేసే సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ కు గురైనట్లు ఆరోపించారు. దీనిపై 2022 లో తాను స్పందించాను.. కానీ అప్పుడు నేను రాజకీయాలు చేస్తున్నట్లు ప్రభుత్వం తన ఆరోపణలను తోసిపుచ్చింది.. గతంలో తాను చెప్పిందే ఇప్పుడు నిజమవుతుందని.. తమిళిసై బుధవారం ఓ మీడియా చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. గతంలో తెలంగాణ గవర్నర్ ఉన్న ఆమె.. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గవర్నర్ పదవికి రాజీనామా చేసి.. బీజేపీలో చేరారు. ప్రస్తుతం ఆమె సౌత్ చెన్నై నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

# శ్రీరాముడి సాక్షిగా గెలుపు నాదే

అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటా | చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి | ఎంపీ సెగ్మెంట్‌లో విస్తృతంగా ప్రచారం



**(అమ్మన్యూస్, హైదరాబాద్):** శ్రీరాముడి సాక్షిగా చేవెళ్లలో గెలుపు నాదేనని, 'గ్యారంటీ'గా చెబుతున్నానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన బుధవారం పలు ప్రాంతాల్లో జరిగిన శ్రీరాముడి కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల తన ఎంపీ పాలనలో ఎక్కడైనా అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే తాను పోటీ నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. తనపై గెలవలేక కొంతమంది ఎంపీ అభ్యర్థులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎంపీగా తనను గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, తాను సన్నిహితులమని, నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేయించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

**గ్యారంటీ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష..**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు పథకాలను వివరించి లోక్‌సభ ఎన్నికల్లో ఓటువేసేలా మద్దతు కోరాలని రంజిత్‌రెడ్డి అన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనపై లేనిపోని ఆరోపణలు చేయడం దారుణమన్నారు.

# బిడ్డా కేసీఆర్... టచ్ చేసి చూడు..

## నీ పార్టీని మూడు నెలల్లో బొందపెడతాం

### రేవంత్‌కు ముఖం చూపించలేకే అసెంబ్లీకి రాని దొంగవు నీవు..

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

**(అమ్మన్యూస్, నల్లగొండ):** భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నల్లగొండలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'కేసీఆర్ మా పార్టీని టచ్ చేసి చూడు.. వీర సైనికులే నీ పార్టీని పునాదులు లేకుండా చేస్తారు.. గుర్తుపెట్టుకో బిడ్డా..' అంటూ కేసీఆర్ కు హెచ్చరిక జారీ చేశారు. కొద్ది రోజులుగా నీ కొడుకు కేటీఆర్ ఇలాంటి మాటలే మాట్లాడుతుంటే బచ్చాగాడు రాజకీయాలు తెలియవు పోనీలే అని ఊరుకుంటున్నాం.. ఇప్పుడు నువ్వు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తానని మాట్లాడడం నీ మూర?త్వానికి అర్థం పడుతుందన్నారు. ఓ పాస్ పోర్ట్ దొంగవు నువ్వు సీఎం కాగా లేనిది.. కష్టపడి సీఎం పదవిని అలంకరించిన రేవంత్ రెడ్డికి నీకు పోలికా అంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మొఖం చూపించలేక రెండు సార్లు అసెంబ్లీ సమావేశాలు అయితే సమావేశాలకు రాని దొంగవు నువ్వు. నువ్వు.. నీ కొడుకు నీ అల్లుడి తీహార్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కేసీఆర్ను చూస్తే జాలేస్తుందని అయినా బుద్ధి రాకపాయ అన్నారు. కనీసం బిడ్డకు బెయిల్ తెచ్చుకునే ప్రయత్నం చేయాలని.. ఈ పనికిరాని మాటలు ఎందుకు మాట్లాడుతున్నావని మంత్రి అన్నారు. మేం



తలచుకుంటే 30 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడో చేరేవారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా మీ పార్టీకి రాదని మంత్రి ఛాలెంజ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి 13 నుంచి 14 ఎంపీ సీట్లు రావడం ఖాయమని, జూన్ 5 తారీఖు నుంచి ప్రభుత్వ పాలనపై దృష్టి పెడతామని ఆయన అన్నారు.

# కేసీఆర్ ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారు

## కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి కౌంటర్

**(అమ్మన్యూస్,హైదరాబాద్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కూడా ఉండే పరిస్థితి లేదని మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి సర్కార్ కు ఎటువంటి ఢోకా లేదన్నారు. ప్రజలే పట్టుకొమ్మలై కాంగ్రెస్ కు అండగా నిలిచారని, ప్రభుత్వాన్ని కూల్చాలనే ప్రయత్నం చేస్తే అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతాన్నారు. బుధవారం ఓ న్యూస్ ఛానెల్ తో మాట్లాడిన జానారెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ బీఆర్ఎస్ నేతలు ఈ విధంగానే ఊదరగొట్టారని కానీ ప్రజలు మాత్రం కాంగ్రెస్ కు అండగా నిలిచారని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే లోక్ సభ ఎన్నికల్లో పునరావృత్తం అవుతాయని జోస్యం చెప్పారు. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని ప్రజల మద్దతు తమకే ఉందన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై నోరుపారేసుకుంటే ఖబడ్దార్

అధికారం కోల్పోయాక మతి భ్రమించింది | కాంగ్రెస్ పాలనను ఓర్వలేక పోతున్నారు | రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేస్తే బుద్ధి చెప్తాం | కేటీఆర్‌పై ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు ఫైర్



**ఆదిలాబాద్ అమ్మన్యూస్ ప్రతినిధి:** మాజీ మంత్రి కేటీఆర్ ఆదిలాబాద్ వేదికగా మాట్లాడిన మాటలను, సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ తీరుపై ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత పదే పదే బీజేపీలో చేరుతారని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ హితవు పలికారు. అధికారం కోల్పోయాక జీర్ణించుకోలేకనే అసహనంతో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆరోపించారు. బీఆర్ ఎస్, బీజేపీల వైఖరిని తప్పుబడుతూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. వెనుకబాటుకు గురైన ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అనవసరంగా లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని పనిగట్టుకుని బాద్‌నాం చేయాలని చూస్తే ఊరుకోబోమని, తమ తడాఖా చూపిస్తామని అన్నారు. తెలంగాణ ద్రోహులను పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులు కట్టబెట్టి నిజమైన తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందని బీఆర్ఎస్ కాదా అంటూ నిలదీశారు. వాస్తవంగా బీజేపీతో దోస్తానా చేసిందే బీఆర్ఎస్ అంటూ ఆయన వ్యాఖ్యనించారు. కేంద్రంలో బీజేపీ నట్టచట్టాలు తీసుకొచ్చినప్పుడు మద్దతు తెలిపి మౌనం వహించింది మీరు కాదా అంటూ ఆగ్రహించారు. రాజ్యాంగాన్ని మారుస్తామంటే మౌనం వహించారన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత భరించలేకనే రైతులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ ఏమైందంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన హామీలకు తాము కట్టుబడి ఉన్నామని, ఒక్కొక్కటిగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ, మాజీ జడ్పీటీసీ కొండ గంగాధర్, బొల్లారం బాబన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్ వాంఖడే, ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ షెడ్మకి ఆనంద్ రావు, కౌన్సిలర్ జాఫర్ అహ్మద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, భరత్ వాగ్మారే, శ్రీలేఖ ఆదివాసీ, నాగర్కర్ శంకర్, కళ్లెం భూమారెడ్డి, బండి దేవిదాస్ చారి, దుర్గం శేఖర్, గంటుబాయి, రాజ్ మహమ్మద్, జంగు పటేల్, ఖయ్యుమ్, ఇర్ఫాన్ ఖాన్, బూర్ల శంకరయ్య, సంజీవ్ రెడ్డి, మహిళా నాయకులురాలు లత, లక్ష్మి, ఉయిక ఇందిర, జుబేద, జబీనా, సోనియా, మంథని, అలీం, సలీం, జగదీశ్వర్‌రెడ్డి భారీసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖజానా ఖాళీ చేసి...

ఖజానా మొత్తం ఖాళీ చేసి ఇప్పుడు హామీలను నెరవేర్చడంలేదని ఉల్టా చోర్ కొత్వాల్‌కు డాటే అన్న చందంగా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై అబండాలు మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అసలు ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేసిందంటూ ప్రశ్నించారు. ఇప్పటికీ అనేక ఆదివాసీ గిరిజన గ్రామాలు, మారుమూల పల్లెల్లో తాగునీటికి కష్టాలు తప్పడంలేదన్నారు. మిషన్ భగీరథ పేరు మీద కోట్ల రూపాయలు కమీషన్లు తీసుకుని ఇంటింటికీ నల్లా నీటిని అందించామని గొప్పలు చెప్పుకోవడం బీఆర్ఎస్‌కే చెల్లిందని ఘాటుగా విమర్శించారు. నిజంగా నీటి సమస్యకు పరిష్కారం చూపి ఉంటే పల్లెల్లో తిరుగుదామని, అదే నిజమైతే తాను ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. చేసిన తప్పిదాలను కప్పిపుచ్చు కోవడానికే కాంగ్రెస్‌పై లేనిపోని ఆరోపణలు చేసి వచ్చే ఎన్నికల్లో మళ్లీ లబ్దిపొందడానికి యత్నిస్తున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఈ ప్రాంతానికి చేసేందేమీలేదని, వారికి ఓట్లు వేసి మళ్లీ మళ్లీ మోసపోవద్దని తెలిపారు. పేద బిడ్డలను చట్టసభలకు పంపిస్తే ప్రజల గొంతుకగా తమ వాణి వినిపిస్తామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు.



With pleasure, we cordially invite you on the auspicious occassion of BHOOMI PUJA at our upcoming commercial venture

PRANITH
BUSINESS
PARK

19TH APRIL, 2024 AT 08:30 AM

Beside Om Convention, Narsingi

## Chief Guests

**Sri Duddilla Sridhar Babu Garu**
Minister for Information Technology, Electronics and Communications, Industries and Commerce. Government of Telangana

&

**Sri T Prakash Goud Garu**
Member of Legislative Assembly, Rajendra Nagar

## Guests of Honour

**Smt. Dargupally Rekha Yadagiri**
Chairman, Narsingi Municipality

**Sri Gorla Venkatesh Yadav**
Vice Chairman, Narsingi Municipality

**Sri Kasturi Narendar**
Chairman, Manikonda Municipality

**Sri Kyatham Ashok Yadav**
Mandal President, Gandipet

**Sri Narendra Kamaraju**
Managing Director, Praneeth Group

**Sri K Narendar Reddy**
Vice Chairman, Manikonda Municipality


**Sri V Sudhakar**
Joint Secretary, Builders Association of India



# శ్రీరామ కళ్యాణం లోక కళ్యాణం

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**అమ్మన్యూస్, హైదరాబాద్:** శ్రీరామ కళ్యాణంతోనే లోక కళ్యాణమ న్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శ్రీరామనవమి సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సంగీతారెడ్డి దంపతులు రాజేంద్రనగర్ లోని శంషాబాద్ అమ్మపల్లి ఆలయం, పాతగోల్కొండ రామాలయంలో నిర్వహించిన కళ్యాణోత్స వంలో పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ శ్రీరామనవమి ద్వారా దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాం క్షించారు. శ్రీరాముడి కరుణాకటాక్షాలతో హిందూ ధర్మం, భారత దేశం ముందుకు సాగాలని ఆ దేవుడిని కోరుకున్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంట రాజేంద్రనగర్ బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ధర్మ బుద్ధ జీవనానికి నిదర్శనం రాముడు

### ప్రజలకు కాసాని శ్రీరామ నవమి శుభాకాంక్షలు



**అమ్మన్యూస్, హైదరాబాద్:** శ్రీరామనవమి పండుగ సందర్భంగా ప్రజలకు చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ శు భాకాంక్షలు తెలియజేశారు. ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరాముడు కొనియాడారు. మనిషి ఇలా బ్రతకాలి అని ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి.. మానవ జన్మకు ఉన్న విశిష్టతను చాటిచెప్పిన పురుషోత్తముడని అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా దేశవ్యాప్తంగా జై శ్రీరామ్ నినాదం మార్మోగింది. శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యం వీధుల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి భద్రాచల పుణ్యక్షేత్రానికి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు.

# సమస్యలపై ఢిల్లీలో కోట్లాడుతా

### ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా.. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి




**అమ్మన్యూస్, మల్కాజ్ గిరి:** క్రిస్టియన్ల సమస్యల మీద పార్లమెంట్ కోట్లాడతానని మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం తిరమలగిరిలోని ఆల్ సెయింట్స్ చర్చ్ ఇనిస్టిట్యూట్‌లో జరిగిన కంటోన్మెంట్ పాస్టర్స్ అండ్ లీడర్స్ ఫెలో షిప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ ఎన్నికల ఇంఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించాలని ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికీ వందనాలు తెలిపారు. క్రైస్తవ సోదరులు ఏదైనా మాట ఇస్తే, కమిట్ మెంట్‌తో ఉంటారని అన్నారు. లోకానికి ఏసు క్రీస్తు ప్రేమను, జాలి, కరుణను పంచారని తెలిపారు. క్రిస్టియన్లు అదే మార్గంలో నడుస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంటారని అన్నారు. 75 సంవత్సరాల క్రితమే తన తండ్రి ప్రభురెడ్డి అని పేరు పెట్టారని గుర్తు చేశారు. కాబట్టి చిన్ననాటి నుంచి వారితో నాకు సాన్నిహిత్యం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లియోనార్డ్, బిషప్, ఎక్స్ బోర్డు మెంబెర్స్ పాండు యాదవ్, అనిత ప్రభాకర్, నళిని కిరణ్, లోకనాథన్, పాస్టర్స్, తదితరులు పాల్గొన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12 డివిజన్ శ్రీరామ్ నగర్‌లో కార్పొరేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో డివిజన్‌లో సంబంధించినటువంటి మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజినీ రెడ్డి పాల్గొని కారు గుర్తుకే ఓటు వేయమని పిలుపునిచ్చారు. అనంతరం సమావేశంలో కార్పొరేటర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. బీఅర్ఎస్ ప్రభుత్వంలో జరిగినటువంటి అభివృద్ధిని గుర్తు చేయాలని సూచించారు. అలాగే మాజీ మంత్రి మల్లారెడ్డి కృషితో జవహర్ నగర్ జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు..**

శ్రీరామ నవమి పండుగ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా వాక్కును దైవ శాసనంగా భావించి.. అమలుపరచిన తొలి ప్రజాస్వామ్య ప్రభువుని అన్నారు. సుఖశాంతులతో నిండిన సుపరిపాలనతో అన్ని యుగాలకూ ఆదర్శంగా నిలిచిన శ్రీ రామచంద్రుడని అన్నారు. ఈ నవమినాడే జన్మించాడు.. ఈ నవమినాడే సీతాపతి అయినాడు. ఈ నవమినాడే అయోధ్యాపతిగా పట్టాభిషిక్తు డయ్యాడు అంటూ శుభాకాంక్షలు తెలిపారు.



# 20న నీలం మధు నామినేషన్

**హాజరుకానున్న సీఎం రేవంత్** | **భారీ జన సందోహం మధ్య నామినేషన్** | **ప్రచార పర్వంపై మంత్రి కొండా సురేఖ ఫొకస్**

**అమ్మన్యూస్, మెదక్:** మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఈ నెల 20వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జ్ కొండా సురేఖ తెలిపారు. మెదక్ రాంపూర్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు జన సందోహంతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మంగళవారం రాత్రి శామీర్ పేటలోని ప్రైవేట్ అతిథి గృహంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మెదక్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు, డీసీసీ ప్రెసిడెంట్లతో కలిసి మంత్రి కొండా సురేఖ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి ఎలా? ముందుకెళ్లాలి అన్న అంశాలపై చర్చించి నేతలు, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. అలాగే పబ్లిక్‌ను తరలించడంతో పాటు ఏర్పాట్ల గురించి కూడా పలు సూచనలు చేశారు. అలాగే ప్రచార పర్వానికి సంబంధించిన వ్యూహాలను వివరించారు. నియోజకవర్గ స్థాయి కమిటీలతో పాటు మండల కమిటీలు వేసుకొని ముందుకెళ్లాలన్నారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే వీటన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పార్టీ నేతలు నాయకులకు మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.